
సెప్టెంబరు 2011
సంపుటి 5
సంచిక 5



ఎడిటర్ & పబ్లిషర్
సందిరెడ్డి కొండలరావు
కాకానిపాలెం, అద్దంకి.

Edited & Published and owned by
S. Kondala Rao
Akhil Publications
Kakanipalem, ADDANKI
Ph : 08593-223862
Cell : 98485 59566
e-mail : gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com

and Printed at
Saswitha Graphics
Addanki

Layout & Design
Real image
Ongole
Mobile : 99485 17418

# గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అద్దంకిలో మంత్రి మహీధర్ పర్యటన | 2 |
| 2. | అద్దంకిలో జనరంజకమైన జానపద కళోత్సవాలు | 5 |
| 3. | ప్రకాశం దేశానికే గర్వకారణం | 6 |
| 4. | హినా రబ్బానీ వచ్చిన వేళ | 9 |
| 5. | గాలి దుమారంలో కొట్టుకుపోయిన యడ్యూరప్ప | 13 |
| 6. | అదోజగత్తు దిశగా ఆంధ్రప్రదేశ్ | 15 |
| 7. | Best Teachers Residential Awards | 19 |
| 8. | Dalai Lama inaugurates Tibetan center at 24th convocation of IGNOU | 20 |
| 9. | సినిమా | 22 |
| 10. | గృహారంభ మాసములు – వాటి ఫలితములు | 23 |
| 11. | తిరుక్కురళ్ – శ్రీవాణి | 24 |




గుండ్లకమ్మ,పాఠకలకు,
ప్రకటన కర్తలకు,
వినాయకచవితి శుభాకాంక్షలు....
ఎడిటర్ & పబ్లిషర్

ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పాఠకుల కోసం ఇంటర్‌నెట్‌లో
"గుండ్లకమ్మ"
www.gundlakamma.com

Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

# అద్దంకిలో మంత్రి మహీధర్ పర్యటన

పురపాలక శాఖ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి శనివారం అద్దంకి పట్టణంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అద్దంకి - దర్శి రోడ్డులో అద్దంకి - శంకరాపురం మధ్య కోటి రూపాయలతో నిర్మించనున్న రోడ్డుకు, కట్టకిందపాలెం నుంచి ఇందిరానగర్ వరకు రు.21.50 లక్షలతో సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇందిరానగర్‌లో గ్రామ పంచాయతీ నిధులు రు.12 లక్షలతో నిర్మించిన సిసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. పోతురాజు గండి నుండి ప్రభుత్వ ఆస్పత్రివరకు రు.46.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, కొత్త పసుమర్తిపాలెంలో రు.26.50 లక్షలతో సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. అద్దంకిలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు.

**వినతిపత్రాల వెల్లువ...**

మంత్రి పర్యటనలో ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు అందాయి. మంత్రి వెంట కలెక్టర్ కాంతిలాల్‌దండే, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు. రోడ్లు, డ్రెయిన్ల సౌకర్యం లేదని పెరికపాలెం గ్రామస్తులు మంత్రికి విన్నవించారు. అద్దంకి మునిసిపాలిటీగా మారనున్న దృష్ట్యా రోడ్లు, డ్రెయిన్ల సమస్య తీరుతుందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. కట్టకిందపాలెంలో డ్రెయిన్లు అపరిశుభ్రంగా ఉండటంపై సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లును పారిశుధ్య పనుల నిర్వహణపై మంత్రి ప్రశ్నించారు. అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేయడం లేదని, తాగునీరు రావడం లేదని కొత్త పసుమర్తిపాలెం మహిళలు మంత్రికి ఫిర్యాదు చేశారు.

**పొదుపు గ్రూపులు బంగారుబాతులు**

పొదుపు గ్రూపులు బంగారు బాతులాంటివని, వాటి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కార్యక్రమానికి ఐకేపీ పీడీ వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో డ్వాక్రా గ్రూపు మహిళలు చెల్లించిన రుణాలకు సంబంధించిన వడ్డీ కోటి రూపాయలు ఉండేదని, ప్రస్తుతం అది రు.20 కోట్లకు చేరందన్నారు. పావలా వడ్డీ రుణాలు పొందేందుకు ప్రభుత్వం గ్రీన్ చానల్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈ విధానం వల్ల పావలా వడ్డీ చెల్లింపుల్లో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని తెలిపారు. నియోజకవర్గంలో డ్వాక్రా మహిళలకు రు.77 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా, లక్ష్యానికి చాలా దూరంలో ఉన్నారని, లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు.



## మున్సిపాలిటీ ప్రక్రియ పూర్తయింది..

అద్దంకిని మున్సిపాలిటీగా మార్చే ప్రక్రియ పూర్తయిందని, మున్సిపాటిలీగా మార్పునకు సంబంధించిన జీఓ రెండు, మూడు రోజుల్లో విడుదలఅవుతందని మంత్రి తెలిపారు. అద్దంకి మున్సిపాలిటీగా మారితే డ్వాక్రా మహిళలకు స్వర్ణ జయంతి, రోజ్‌గార్ పథకాల కింద చేతివృత్తుల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన గ్రూపునకు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం రు.60 వేలు మంజూరు చేస్తుందన్నారు. అద్దంకి మున్సిపాలిటీగా మారితే పన్నులు పెరుగుతాయనే అపోహ ప్రజల్లో ఉందని, సౌకర్యాలు ఏ స్థాయిలో కల్పిస్తారో అదే స్థాయిలో పన్నులు ఉంటారు తప్ప అధికంగా పన్నులు వేసే పరిస్థితి ఉండదని మంత్రి భరోసా ఇచ్చారు. కలెక్టర్ కాంతిలాల్ దండే మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇస్తోన్న రు.5 లక్షల రుణాలను రు.10 లక్షలు పెంచే పరిస్థితుల్లో మొత్తానికి పావలా వడ్డీ వర్తించేలా మంత్రి కృషి చేయాలని కోరారు. గతేడాది జిల్లాలో రు.408 కోట్ల లింకేజీ



రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా రు.380 కోట్లు అందజేశామని తెలిపారు. ఈ ఏడాది రు.450 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, లక్ష్యాన్ని సాధించేందుకు ఐకేపీ సిబ్బంది బ్యాంకులతో చర్చించి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డ్వాక్రా గ్రూపులు తీసుకున్న రుణాల





చెల్లింపులో ఒంగోలు డివిజన్ అగ్రస్థానంలో ఉందని, 95 శాతం రుణాలు చెల్లిస్తున్నారని తెలిపారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. అద్దంకి మున్సిపాలిటీగా మారిన తరువాత ఊర చెరువు పార్కుగా మార్పు చేయడంతో పాటు అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడం, డ్రైయిన్లను నిర్మించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామనా తెలిపారు.

## రు. 7.62 కోట్ల రుణాల పంపిణీ

సదస్సులో ఐదు మండలాల పరిధిలోని 333 వ గ్రూపులకు 7.62 కోట్ల రుణాల చెక్కులను మంత్రి మహీధర్‌రెడ్డి, కలెక్టర్ కాంతిలాల్‌దండే, ఎమ్మెల్యే రవికుమార్‌లు మహిళలకు అందజేశారు. సదస్సులో మాజీ శాసనసభ్యుడు జాగర్లమూడి రాఘవరావు, ఆర్డీఓ నాగబాబు, అద్దంకి, మార్టూరు ఏఎంసీ ఛైర్మన్‌లు పులికం కోటిరెడ్డి, బొలినేని రామకృష్ణ, అద్దంకి, పంగులూరు, కోరిశపాడు, బల్లికురవ మాజీ జెడ్పీటీసీ సభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కరి వెంకటసుబ్బారావు, ముత్తవరపు రమణయ్యచౌదరి, తన్నీరు ఏడుకొండలు, అద్దంకి సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ సందిరెడ్డి రమేష్, అద్దంకి, కోరిశపాడు, సంతమాగులూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరి పరమేష్, కోటా శ్రీనివాసరావు, చింతా రామారావు, మార్టూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ జాస్తి వెంకటనారాయణ బాబు, బల్లికురవ మాజీ ఎంపీపీ గుర్రం లక్ష్మీ రంగారావు, అద్దంకి, బల్లికురవ తహశీల్దారు ఆర్ ప్రభాకరరావు, సుబ్బలక్ష్మి, ఉపాధిహామీ పథకం ఏపీడీ భవానీ, ఐకేపీ ఏపీడీ బాబూరావు, అద్దంకి ఎంపీడీఓ జీ సాంబశివరావు, అద్దంకి ఐకేపీ ఏరియా కో ఆర్డినేటర్ ప్రసాద్, ఏపీఎం ఘంటా శ్రీనివాసరావు, పీఆర్ డీఈ అశోక్, దర్శి డీయస్పీ సుబ్బారెడ్డి, ఏఈలు మోహనరావు, హనుమంతరావు పాల్గొన్నారు.



❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄

# అద్దంకిలో జనరంజకమైన జానపద కళోత్సవాలు

జానపద కళాపీఠం ఆధ్వర్యంలో అద్దంకిలో రెండు రోజులపాటు నిర్వహించిన జానపద కళోత్సవాలు ప్రజలను అలరించాయి. గత 14 సంవత్సరాలుగా అద్దంకి పట్టణంలో జానపదకళాపీఠం పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ మరుగునపడిపోతున్న




జానపదకళారూపాలకు ప్రోత్సాహం అందిస్తున్నది. ఈ ఏడాది ఈ సంస్థ కృషిని గమనించిన రాంకీ కల్చరల్ ఫౌండేషన్ తమ ఆర్థిక సహకారం అందించింది. జూలై 29,30, తేదీల్లో స్థానిక కళాశాల ఆడిటోరియంలో ప్రముఖ నాట్యాచార్యుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత నటరాజ రామకృష్ణ కళాప్రాంగణంలో ఉదయం నుండి రాత్రి వరకు అనేక జానపద కళారూపాలను ప్రదర్శించారు. కొమ్మినేనివారిపాలెం, పంగులూరు, అల్లూరు, అద్దంకికి చెందిన కోలాట బృందాలు ప్రదర్శన ప్రజలను ఆహ్లాదపరిచాయి. ముఖ్యంగా అల్లూరు బృందం ప్రదర్శించిన జడకొప్పుకోలాటం కళ్ళకు గంతలు కట్టుకొని చేసిన అద్భుత ప్రదర్శన అలరించింది. మార్కాపురంకు చెందిన నటులు కప్పగంతుల మధుసూదనా శాస్త్రి రాసిన 'పరశురామ' ఏకపాత్రను డి. ఆంటోనిరాజు అద్భుతంగా ప్రదర్శించారు. అభినవ ఎన్టీఆర్ నంది అవార్డు గ్రహీత మార్తాండ రాఘవేంద్రరావు, నిమ్మగడ్డ మీరయ్య లు ప్రదర్శించిన 'కీచకవధ' వీధి భాగవతం అత్యద్భుతంగా ప్రదర్శించారు. అది చూసిన పెద్దలు తమ చిన్ననాటి స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకొని నటులకు ఆర్థిక సహకారం అందజేశారు. జనరాజుపల్లి కోటయ్య, కాజా మొదలైన వారి డప్పు విన్యాసం హోరెత్తించింది. భజనమాస్టారు షేక్ జాన్ ఆలపించిన జానపద గీతాలు ఆకట్టుకున్నాయి.

రాంకీ కల్చరల్ ఫౌండేషన్ తరుపున వచ్చిన సంస్థ ప్రధాన కార్యదర్శి డా॥ పి. శివశంకర్ మాట్లాడుతూ కళలు హృదయాన్ని సంస్కరిస్తాయని, ముఖ్యంగా జానపదకళలు పల్లెపట్టుల పరిమళాలతో నిండి మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నో సంస్థలకు సాయమందిస్తున్న రాంకీ సంస్థ ఇలాంటి పేద కళాకారులకు చేయూతనివ్వడం గర్వకారణంగా వుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంకా ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు బి. హనుమారెడ్డి, మహిళా సాధికార కమిటి సభ్యురాలు టి. అరుణ, ఆంధ్ర ప్రజానాట్యమండలి రూపకర్త బి.దశరధ, తాశీల్దార్ ప్రభాకర్‌రావు, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు రుద్రయ్య, అన్నమనేని వెంకటరావు, పంతంగి ఆంజనేయులు, పుట్టంరాజు శంకరరావు తదితరులు పాల్గొన్నారు. జానపద కళాపీఠం అధ్యక్షులు డా॥యు. దేవపాలన, కార్యదర్శి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు దివాకర్‌దత్తు, అంజయ్య, కార్యదర్శులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సురేంద్ర, కోశాధికారి శ్రావణ్‌కుమార్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు కొల్లా రామాంజనేయులు కళాకారులకు భోజనవసతి కల్పించగా, జానపద కళాపీఠం శాశ్వత నిధికి రుద్రయ్య 25 వేల విరాళాన్ని అందజేశారు.

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄



# 'ప్రకాశం' తెలుగు జాతికే గర్వకారణం



తెలుగుజాతికే టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్ర గర్వకారణమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు చెప్పారు. స్థానిక బంగ్లారోడ్డులో టంగుటూరి ప్రకాశం పంతులు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుర్లపాటి మాట్లాడుతూ భారతం ఎంత సుదీర్ఘమైందో టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం చరిత్ర కూడా అంత సుదీర్ఘమైందని కొనియాడారు. ఎవరికి తలవంచని, చేయి చాపని నేత ఆంధ్రకేసరి టంగుటూరి అని చెప్పారు. స్వరాజ్యం పత్రికను స్వాతంత్ర్యం కోసం స్థాపించి తెలుగు, ఇంగ్లీషు, తమిళ భాషల్లో ప్రచురించి యావదాస్తిని పోగొట్టుకున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడే వరకు తాను జీవించి ఉంటానని, అనంతరమే తాను మరణిస్తానని చెప్పారని, రాష్ట్రం సిద్ధించిన తరువాతనే మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులను నవ్యాంధ్రప్రదేశ్ జనకుడిగా ఇందిరాగాంధీ అభివర్ణించారని చెప్పారు.

గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మనం చేసే మంచి పనులే చనిపోయిన తరువాత కూడా పది కాలాలపాటు నిలిచి ఉంటాయన్నారు. అందుకు టంగుటూరి ప్రకాశం పంతులే నిదర్శనమని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని హితవుపలికారు. మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బాచిన చెంచుగరటయ్య మాట్లాడుతూ రూపాయి లేకపోయినా కష్టించి బారిస్టర్ చదివిన టంగుటూరి ప్రకాశం తరువాత సంపాదించిన సొమ్మును స్వాతంత్ర్యం కోసం ఖర్చు చేసిన త్యాగశీలి అని కొనియాడారు. ముందుగా శిలాఫలకాలను మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, జాగర్లమూడి రాఘవరావులు ఆవిష్కరించగా ఎస్పై డీ మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. రాత్రికి జరిగిన కార్యక్రమంలో మన ప్రకాశం జయంతి సంచికను జాయింట్ కలెక్టర్ లక్ష్మీనరసింహం, మాజీ శాసనసభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణను పురస్కరించుకొని విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గొట్టిపాటి రవికుమార్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. టంగుటూరి ప్రకాశం




పంతులు కాంస్య విగ్రహ శిల్పి టీవీ కృష్ణ సుబ్బారావును ఎమ్మెల్యే గొట్టిపాటి, కుటుంబరావు ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో యు దేవపాలన, టంగుటూరి ప్రకాశం మనుమడు టంగుటూరి గోపాలకృష్ణ, మనుమరాలు జానకి, అద్దంకి ఏఎంసీ ఛైర్మన్ పులికం కోటిరెడ్డి, పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నందిరెడ్డి రమేష్, తహశీల్దారు ఆర్.ప్రభాకరరావు, గాడేపల్లి సీతారామమూర్తి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నందిరెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు వేమూరి గంగాధరశాస్త్రి, మాజీ ఎంపీపీ జ్యోతి



హనుమంతరావు, దామా హనుమంతరావు, పమిడి గంటం చంద్రశేఖర్, జ్యోతి చంద్రమౌళి, గాడేపల్లి దివాకరదత్తు, కొల్లా రామాంజనేయులు, మౌలాలి, కొమ్మాలపాటి బ్రహ్మేశ్వరరావు, ధర్మవరపు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరి పరమేష్, టంగుటూరి ప్రకాశం, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మన్నం త్రిమూర్తులు, నాగనూరి శ్రీనివాస్, భైరవునేని సూర్యనారాయణ, సన్నిధానం నరసింహం, చదలవాడ లక్ష్మీనృసింహ ప్రసాద్, వీరవల్లి సుబ్బారావు, మాదిరాజు వెంకటసుబ్బారావు, ఇలపావులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

## పులకించిన అద్దంకి

## ఘనంగా ప్రకాశం జయంతి సంచిక ఆవిష్కరణ

నిరుపేద కుటుంబంలో పుట్టి, స్వయంకృషితో ఆంధ్రకేసరిగా ఎదిగిన మహానుభావుడు ప్రకాశం విగ్రహం ఏర్పాటుతో అద్దంకి పులకించింది. మంగళవారం సాయంత్రం జరిగిన ప్రకాశం జయంతి సంచిక ఆవిష్కరణ సభకు విశ్రాంతి న్యాయమూర్తి గాడేపల్లి సీతారామమూర్తి అధ్యక్షత వహించారు. ప్రకాశం మనుమరాలు కొండపి జానకి, పంతులు గారికి సన్నిహితంగా మెలిగిన మాదిరాజు సుబ్బారావులు జ్యోతిప్రజ్వలన చేశారు. గాడేపల్లి దివాకర్‌దత్తు వ్యాఖ్యానంలో మన ప్రకాశం జయంతి సంచికను కరణం బలరాం, త్యాగమూర్తి ప్రకాశం గ్రంధాన్ని జేసీ లక్ష్మీనరసింహం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్దంకిలో నడియాడిన ప్రకాశం విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నిర్వాహక కమిటీని కృషి చేసిన నిర్వాహక కమిటీని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా డెయిరీ ఛైర్మన్ చల్లా శ్రీనివాసరావు, డాక్టర్ మంగళగిరి ప్రమీలాదేవి, రావినూతల శ్రీరాములు, తాజా మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, రొటేరియన్లు వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) కొల్లా వెంకటరామాంజనేయులు, యువకవి డి.వి.యం.సత్యనారాయణ, నాగినేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, సయ్యద్ మౌలాలి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, రావూరి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన ఎమ్మెల్యే

టంగుటూరి ప్రకాశం 140వ జయంతి సందర్భంగా స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే రవికుమార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జాగర్లమూడి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా పింఛన్ ఇప్పించండి :


ఈ సందర్భంగా 70 సంవత్సరాల వృద్ధుడు, అంధుడు అయిన చిన్ని కోటయ్య తన మనుమడి సహాయంతో జేసీని కలిసి గత నాలుగు నెలలుగా తనకు పింఛన్ రావడం లేదని కంట తడిపెట్టారు. పింఛన్ ఆగిపోవడానికి గల కారణాలు తెలివనీ, తనకు న్యాయం చేయమని ఆర్ధించాడు. వెంటనే స్పందించిన జేసీ అతని సమస్యను వెంటనే పరిష్కరించి తనకు సమాచారం ఇవ్వాలని తహశీల్దారు ప్రభాకరరావును ఆదేశించారు.

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄

# హినా రబ్బానీ వచ్చిన వేళ ....

భారత్-పాక్ దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయంటే చాలు.. అంతర్జాతీయ మీడియా మొత్తం హడావుడి పడుతుంది. కాశ్మీర్ సమస్య, సిమ్లా ఒప్పందం, ఉగ్రవాదం, సరిహద్దు సమస్యలు.. ఇలా ఒక్కటేమిటి? కొన్నేళ్ల నుంచి నానుతున్న సమస్యలే అయినా రెండు దేశాల ప్రతినిధులు ఏం చెబుతారోనన్న ఉత్కంఠ మొదలవుతుంది. అయితే ఈ సారి మాత్రం దానికి పూర్తి విరుద్ధం. ఎందుకంటే పాక్ నుంచి వచ్చింది ఏ వృద్ధ మంత్రోకాదు. మెరిసే పసిడి ఛాయతో కాశ్మీరీ అందగత్తెలను తలదన్నే రూపవతి హినా రబ్బానీ ఖర్ వచ్చారు మన దేశానికి. 34 ఏళ్ల రబ్బానీ ఇస్లామాబాద్‌లో విమానమెక్కి న్యూఢిల్లీలో దిగగానే.. టీవీ ఛానళ్ల కెమెరాలు కళ్లు తిప్పుకోలేకపోయాయి. ద్వైపాక్షిక చర్చల సంగతి దేవుడెరుగు. రబ్బానీ ఖర్ అందచందాల గురించి చర్చించుకోవడం మొదలుపెట్టారు పాత్రికేయులు, అక్కడున్న అధికారులు.

ఆ రోజు-నీలిరంగు సల్వార్ మీద వదులుగా ఉండే కుచ్చెళ్ల పైజుమా ధరించారు రబ్బానీ ఖర్.మెడలో ఒంపులు తిరిగిన ముత్యాల దండ, భుజాన బిర్కిన్ బ్యాగ్ వేసుకున్నారు. దాని ఖరీదు 17 లక్షల రూపాయలట. పెద్ద సైజు నల్ల కళ్లద్దాలను పెట్టుకొని 'స్టయిలిష్ అండ్ డైనమిక్'గా ఫ్యాషన్ డిజైనర్లను సైతం ఆకట్టుకున్నారు. పాక్ తొలి మహిళా విదేశాంగ మంత్రి హోదాలో భారత్‌కు వచ్చిన రబ్బానీ ఖర్ చర్చల్లో ముచ్చటించిన అంశాలకంటే గ్లామర్‌తోనే ఎక్కువమందిని తమ వైపు తిప్పుకున్నారని ప్రముఖ పత్రిక వ్యాఖ్యానించింది.



**భూస్వామ్య కుటుంబంలో...**

పాకిస్తాన్ పంజాబ్‌లోని ముల్తాన్‌లో 1977 జనవరి 19న పుట్టారు రబ్బానీ ఖర్. భూస్వామ్య కుటుంబానికి చెందిన ఆమె పూర్వీకులు ముజఫర్‌గఢ్ జిల్లా 'కోట్ అద్దు'లో ఉండేవారు. మామిడి తోటలు, చెరకు తోటలతోపాటు చేపల పెంపకం కూడా ఉండేది. రబ్బానీ లాహోర్ యూనివర్శిటీలో మేనేజ్‌మెంట్ సైన్స్‌లో బీఎస్సీ ఆనర్స్, యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్‌లో ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారామె. ఆ తర్వాత ఒక వ్యాపారవేత్తను పెళ్ళి చేసుకున్నారు. వారికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు రబ్బానీ ఖర్ పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన గులాం ముస్తఫా ఖర్ మేనకోడలు. రబ్బానీకి పోలో ఆటంటే చాలా ఇష్టమట. ఆమె దగ్గర బోల్డన్ని గుర్రాలు ఉన్నాయి.

ఫేస్‌బుక్‌లో ఆమెకు 20 ఫాన్‌క్లబ్ లున్నాయి.

పర్వతారోహణ అంటే కూడా చాలా మక్కువ. నంగా పర్బత్, కె2 పర్వతాలను ఇప్పటికే అధిరోహించారు.

రబ్బానీ ఖర్ లాహోర్‌లోని పోలో గ్రౌండ్స్‌లో ఉన్న 'పోలో లాంజ్' అనే పెద్ద రెస్టారెంట్‌లో భాగస్వామి. ఉన్నత చదువులు చదివి, వ్యాపారంలో రాణిస్తున్న ఆమెను పదేళ్ల క్రితం రాజకీయాలు ఆకర్షించాయి. దీంతో ముస్లింలీగ్ పార్టీలో చేరి ముజఫర్‌గఢ్-2 నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. రెండోసారి టికెట్ దక్కకపోవడంతో పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నుంచి టికెట్ దక్కించుకుని 84 వేల మెజారిటీతో గెలిచి అందరినీ ఆశ్చర్యపరచారు. పెద్దగా రాజకీయ అనుభవం లేకపోయినా, యూసఫ్ రజా గిలానీ మంత్రి వర్గంలో ఆర్థిక, గణాంక శాఖమంత్రి అయ్యారు. పాక్ నేషనల్ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళా మంత్రిగా రికార్డులకెక్కారు. తక్కువ సమయంలోనే తన ప్రతిభా సామర్థ్యాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. ఇటీవల విదేశాంగశాఖ మహమ్మద్ ఖురేషీ రాజీనామా చేయడంతో ఆ స్థానం రబ్బానీ ఖర్‌కు దక్కింది.

# పాక్ పుత్తడి బొమ్మతో భారత్-పాక్ మైత్రి సాధ్యమేనా?

గత నెల పాకిస్తాన్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అందమైన మహిళ, రాజకీయ నాయకురాలు హినా రబ్బానీఖర్ బాధ్యతలు చేపట్టీ చేపట్టక ముందే భారత్‌లో పర్యటించారు. యాదృచ్ఛికంగా ఉభయదేశాల విదేశాంగ మంత్రుల భేటి ఆమె మంత్రి కాకముందే ఖరారైంది. ఏది ఏమైనా విదేశాంగ మంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే భారత్‌పై దృష్టి సారించింది ఈ బ్యూటీ - ద్వైపాక్షిక చర్చల ద్వారా భారత్-పాక్ మధ్య నెలకొన్న అపరిష్కృత సమస్యలను ఓ కొలిక్కి తేవాలన్నది ఇరుదేశ విదేశాంగ మంత్రుల



కృతనిశ్చయం. ఇంతకీ ఈ 34 ఏళ్ళ విదేశాంగ మంత్రి, 79 ఏళ్ళున్న మన విదేశాంగశాఖ మంత్రి యస్.యం.కృష్ణతో జరిపిన చర్చలు ఏమేరకు సఫలమయ్యాయన్నది తరువాత ప్రశ్న.

చర్చల్లో పరస్పరం నమ్మకాన్ని ప్రోదిచేసుకొనే దిశగా 14 రకాల చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఉభయ దేశాల మధ్య రాకపోకలను ప్రోత్సహించడం, వాణిజ్యపరమైన ఆంక్షలను తొలగించుకోవడం, తీవ్రవాదం, కాశ్మీర్, సియాచిన్, సరిహద్దు వాణిజ్యం, భద్రతా, క్రీడా, సాంస్కృతిక రంగాలపైనే ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాయి. అయితే ముంబాయి ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారత్-పాక్‌ల మధ్య అంతరం బాగా పెరిగిపోయింది. క్లిష్టదశకు చేరుకొన్న సమస్యలను ఉద్దండులైన వారే పరిష్కరించలేక తలలు పట్టుకున్నారు.

ఇలాంటి తరుణంలో నాలుగు పదులు కూడా నిండని యువతి చక్కబెడుతుందన్న సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే పాక్ ప్రధానికి మాత్రం ఖర్‌పై పూర్తి నమ్మకం ఉందని చెబుతున్నారు. ఆమె వయస్సులో చిన్నదైనా సమస్యలను పరిష్కరించడంలో అత్యంత నైపుణ్యం, చురుకుదనం కలిగివుందంటూ పొగడ్తల వర్షం కురిపించారు.



ఇక మన భారత్ దేశానికి వస్తే హీనా ఢిల్లీ విమానాశ్రయంలో అడుగుపెట్టిన దగ్గర నుండి మీడియా ఆమెను వెన్నంటి నడిచింది. ఒక్కో పత్రిక ఒక్కో శైలిలో ఆమె అందాన్ని ఆకాశానికి ఎత్తేశాయి. రాజకీయ విశ్లేషకులు అయితే హినా రాకతో చర్చలకు ఓ అందమైన వాతావరణం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. మరికొన్ని పత్రికలు అయితే ఆమె హావభావాలను పలు ఫోటోలతోగ్యాలరీగా ప్రచురించారు. భారత్‌తో చర్చలకు ఇప్పటికైనా పాకిస్తాన్ ఓ ఉత్తమ ముఖాన్ని ముందు పెట్టిందని మరికొన్ని పత్రికలు ప్రచురించాయి. భారత్-పాక్ చర్చలకు 'గ్లామర్ టచ్' అని ప్రముఖ పత్రిక క్యాప్షన్ ఇచ్చింది.

ఎవరెన్ని స్లోగన్లు ఇచ్చినా భారత్-పాక్‌ల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న సమస్యలను సమసిపోయే దిశలో 34 ఏళ్ళ హినారబ్బాని జరిపిన చర్చలు ఏ మేరకు ఫలితాన్ని ఇస్తాయే వేచి చూడాల్సిందే.



# అందమే ముఖ్యమా!




భారతీయ మీడియాపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి హినా రబ్బానీ ఖర్ సీరియస్ అయ్యారు. భారత్ పర్యటన సందర్భంగా తన అందం, దుస్తులు, మేకప్‌పైనే దృష్టిపెట్టారని, అది సరికాదని పేర్కొన్నారు. 'ఫ్యాషన్ స్టేట్‌మెంట్'గా తనను అభివర్ణించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్ నుంచి పాక్ చేరుకున్న ఆమెను అక్కడి మీడియా భారతీయ మీడియా కథనాలపై విమానాశ్రయంలోనే ప్రశ్నించగా.. 'వ్యక్తిగత విషయాలపై ఆసక్తి చూపే మీడియా అంతటా ఉంది. అయితే అలాంటివి మంచిది కాదు' అంటూ ఆగ్రహంగా సమాధానమిచ్చారు. అనంతరం మరో ప్రశ్నకు తావివ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఖర్ స్టైల్‌పై భారతీయ మీడియాచూపిన అత్యుత్సాహంపై 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' పత్రిక కూడా ఒక కథనం ప్రచురించింది. చర్చల వివరాల కన్నా భారతీయ జర్నలిస్టులను ఆమె అందం, వస్త్రధారణే ఎక్కువ ఆకర్షించాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ వ్యాఖ్యానించింది. ఆమె ధరించిన నీలిరంగు సల్వార్, మెడలో వేసుకున్న ముత్యాలహారం, రొబర్టో కేవలి కళ్లద్దాలు, ఖరీదైన బిర్కిన్ హ్యాండ్ బ్యాగ్ (దాని ధర రు.17 లక్షలని వార్తలు) తలపై ధరించిన స్కార్ఫ్.. భారత్, పాక్ చర్చల వివరాల కన్నా ఈ వివరాలనే దేశంలోని దాదాపు అన్ని జాతీయ, ప్రాంతీయ దినపత్రికలు, న్యూస్ ఛానెళ్లలో ప్రముఖంగా ప్రస్తావించారు. అత్యంత పిన్నవయస్సులోనే పాక్ విదేశాంగమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 34 ఏళ్ల రబ్బానీ ప్రతిభాపాటవాలు, భారత్, పాక్ సంబంధాల విషయంలో ఆమె వైఖరి మాత్రం మీడియా దృష్టికి ఆనలేదు. ప్రాంతీయ ఛానెళ్లు సైతం ఆమె అందాన్ని వర్ణించడంలో పోటీపడ్డాయి.

❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋

# రోడ్డు విస్తరణ జీఓ విడుదల


అద్దంకి - రేణింగవరం ఏడు కిలోమీటర్ల రోడ్డును రెండు లైన్లరోడ్డుగా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రు.7.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ 286 జీఓను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవరాం చెప్పారు. విస్తరణ సమయంలో కశ్యాపురం గ్రామ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. లైలా తుఫాన్ సందర్భంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, పునఃనిర్మాణాల కోసం కేటాయించిన రు.15 కోట్ల ఉపాధి హామీ నిధులకు సంబంధించి కలెక్టర్ నుంచి అనుమతి కూడా వచ్చినట్లు చెప్పారు.

ఆయా శాఖల ప్రధానాధికారులు పనుల నిర్వహణ కోసం వర్క్ ఆర్డర్లు ఇచ్చిన తరువాత పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అద్దంకిలోని పాత తహశీల్దారు కార్యాలయ సమీపంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న షాదీఖానా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి రెండు విడతలుగా రు.5 లక్షల చొప్పున విడుదలవుతాయన్నారు. పనులు షాదీఖానా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహించాల్సి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.



రాజకీయం

# 'గాలి' దుమారంలో కొట్టుకుపోయిన యడ్యూరప్ప



*దేశంలోని ఇతర రాజకీయపార్టీల కన్నా భిన్నమైన సంస్కృతి పార్టీ అని చెప్పుకుంటున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిన మూడు దశాబ్దాల తరువాత దక్షిణ భారతంలోని కర్ణాటక లో తన కేతనాన్ని ఎగురవేయగలిగింది. అత్యధిక ప్రజాదరణ గలిగిన యడ్యూరప్ప నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యగలిగినా - అది నెల తక్కువ బిడ్డ చందానే ఏడ్చింది. ముహూర్తాలు, వారాలు, వర్జ్యాలు చూసుకోనిది గడపకూడా దాటని యడ్యూరప్ప ప్రభుత్వం ఏర్పాటు చేసిన మరుక్షణం నుంచీ పంచభూతాలలోని 'గాలి' మాత్రం వదలకుండా పట్టి పీడించింది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు గాలి సోదరులు మంత్రి వర్గంలో చేరి యడ్యూరప్పకు పక్కలో బల్లెం మాదిరి తయారయ్యారు.*

గాలి సోదరులను నియంత్రించాలని యడ్యూరప్ప ఎన్ని యాగాలు, జాతరలు చేసినా, గాలి వారికి అధిష్టానం లోని సుష్మాస్వరాజ్ అండదండలు దండిగా లభించడంతో యడ్యూరప్ప ఎత్తులు ఏవీ సాగలేదు. గాలి సోదరుల ఝంఝా మారుతం ఎంత ప్రబలమైందంటే ఒక దశలో వారు యడ్డిగారి ప్రభుత్వాన్నే కబళించబోయారు. చావు తప్పి కన్ను లొట్టపోయిన యడ్డిగారు 'బంగారు గను'ల్లాంటి మూడు జిల్లాలను వారికి సమర్పించుకుని సంధి చేసుకోవలసి వచ్చింది.

గాలి సోదరుల సంపాదన రోజుకు వందల కోట్లకు చేరింది. మరో ఐదారు సంవత్సరాలు ఉపేక్షిస్తే కర్ణాటక రాష్ట్రం మొత్తాన్ని కొనుగోలు చేయగల సంపన్నులౌతారు. మైనింగ్ వ్యాపారం పై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దాంతో లోకాయుక్త అక్రమ మైనింగ్ వ్యాపారాలపై దర్యాప్తు చేపట్టింది. ఇతర రాష్ట్రాలలోని లోకాయుక్తకు, కర్ణాటక లోకాయుక్తకు చాలా తేడా ఉంది. కర్ణాటక లోకాయుక్త కోరలున్న పులిలాంటిది. అవినీతి నిరోధక శాఖలోకాయుక్త ఆధ్వర్యంలో పనిచేస్తుంది. అందువల్ల లోకాయుక్త ఎలాంటి దర్యాప్తు చేపట్టినా పోలీస్‌యంత్రాంగం విధిగా సహకరిస్తుంది. నీతి నిజాయితీలకు మారుపేరుగా ఖ్యాతి గడించిన జస్టిస్ సంతోష్



జస్టిస్ సంతోష్ హెగ్డే

హెగ్డే దాదాపు రెండేళ్ళు శ్రమించి యడ్యూరప్ప అసమర్థత కారణంగా రాష్ట్ర ఖజానాకు అక్రమ మైనింగ్ వ్యాపారం వల్ల పదహారు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని నిర్ధారించారు. అసలే గవర్నర్ భరద్వాజ యడ్యూరప్ప పాలిట రాహువులా తయారయ్యాడు. యడ్యూరప్ప ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి గత మూడు సంవత్సరాల నుంచీ ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. లోకాయుక్త నివేదిక ఆధారంగా ఆయన యడ్యూరప్ప ప్రభుత్వాన్ని డిస్మిస్ చెయ్యకముందే భాజపా మేలుకొని యడ్డీని తొలగించింది. ఇంతా చేసి ఈ అక్రమ మైనింగ్ వ్యాపారంలో వ్యక్తిగతంగా యడ్డీకి వచ్చిందేమీ లేదు. ఆయన కొడుకు నడిపే ఒక విద్యాసంస్థకు పదికోట్లు విరాళం, ఒక స్థలం ఇరవై కోట్ల రూపాయలకు అమ్ముకోవడమే. అంటే పదహారు వేల కోట్ల రూపాయల కుంభకోణంలో ఆయన కుటుంబానికి ముట్టింది కేవలం ముప్ఫై కోట్లు మాత్రమే.

చిన్న సైజు మంత్రి కూడా పదవీకాలం పూర్తయ్యేలోగా వందల కోట్లు సంపాదిస్తున్న ఈ రోజుల్లో అతి చిన్న మొత్తానికి యడ్డీ ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకోవడం వెనుక అవినీతి ఆరోపణలు కాక – ప్రజాదరణ గలిగిన నాయకుడి ప్రాభవాన్ని తుంచివెయ్యడానికి పార్టీ అగ్రనాయకత్వం పన్నిన కుట్రకావచ్చుని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. తమ పార్టీలో ఎవరైనా రాష్ట్ర స్థాయి నాయకుడు బలపడుతున్నాడంటే జాతీయ నాయకత్వం సహించలేదు. ఉమాభారతి, కళ్యాణ్ సింగ్ రాజ్‌నాథ్‌సింగ్, బంగారు లక్ష్మణ్ వంటి నేతలంతా పార్టీ జాతీయ నాయకత్వం కుట్రలకు బలైపోయినవారే. ఈ మాయరోగం కాంగ్రెస్. తెలుగుదేశం, ద్రవిడపార్టీలు లాంటి అన్ని పార్టీలలో ఉంది. జనాకర్షణ గలిగిన నేతలు అగ్రనాయకత్వానికి ఎప్పటికైనా ప్రమాద కరులే అన్నభావం అన్ని రాజకీయ పార్టీలలో ఉంది. యడ్యూరప్ప పతనం కూడా అదే బాపతు అనుకోవచ్చు. హైకోర్టులు, సుప్రీం కోర్టు ఎన్నిసార్లు అక్షింతలు వేసినా పదవులు పట్టుకుని వేలాడుతున్న నేతలున్న మన ప్రజాస్వామ్య దేశంలో లోకాయుక్త నివేదిక తనకు వ్యతిరేకంగా రావడంతో రాజీనామా చేసిన యడ్యూరప్పను అభినందించాల్సిందే. ఇటువంటి శక్తివంతమైన లోకాయుక్త మన రాష్ట్రంలో ఉంటే ఏ ముఖ్యమంత్రి కూడా రెండు నెలలకు మించి పరిపాలించలేడేమో.

ఏమైనా భారతీయ జనతాపార్టీ మాత్రం తన పరువు పోగొట్టుకుందనడంలో సందేహం లేదు. రాజకీయ నేరగాళ్ళకు కఠిన శిక్షలు లేకపోవడం మన చట్టాలలోని అతి పెద్ద లోపం.

**- ఇలపావులూరి మురళీమోహన్‌రావు**


గాలి సోదరులు



# అధోజగత్తుదిశగా ఆంధ్రప్రదేశ్

**ఇలపావులూరి మురళీమోహనరావు**
సెల్: 9866194944

**పాత తెలుగు సినిమాల్లో సూర్యకాంతం, ఛాయాదేవి అనే ఇద్దరు ప్రసిద్ధ నటీమణులుండేవారు. గయ్యాళి పాత్రలకు వారు పెట్టింది పేరు. పచ్చని సంసారాలలో చిచ్చుపెట్టి భార్యభర్తలను విడదీయడం, ఉమ్మడికుటుంబాల మధ్య మంటలు పెట్టి అన్నదమ్ములను విడగొట్టడం వీరి పాత్రల స్వభావాలు వీరి దుర్మార్గాల వెనక వారికి ఏవో స్వప్రయోజనాలుండేవి. అయితే చివరకు వారి తప్పులు వారు తెలుసుకుని చెంపలు వాయించుకోవడంతో కథ సుఖాంత మయ్యేది. నేటి రాజకీయాలలో కొందరు నాయకులు అలనాటి సూర్యకాంతం, ఛాయాదేవిలకు నకళ్ళుగా తయారై - అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలమధ్య కలతలు రేకెత్తించి, రాష్ట్రంలో ప్రశాంతతను, సౌభ్రాతృత్వాన్ని సర్వనాశం చెయ్యడంలో విజయం సాధించారు. తెలంగాణ నుంచి కె.చంద్రశేఖర్రావు, కోస్తాంధ్ర నుంచి లగడపాటి రాజగోపాల్, రాయలసీమ నుంచి టీజీవెంకటేష్ వంటి కోట్లాధిపతులు తమ స్వార్థం కోసం, తమ స్వప్రయోజనాల కోసం - ఒక భాష మాట్లాడుకునే ప్రజలలో మానసికాగ్నికీలలు రగిలించి - వాలి సుగ్రీవులుగా మార్చివేశారు.**




### ఆనాడేమైంది?

తెలంగాణ రాష్ట్రసమితి అధ్యక్షుడు కె.చంద్రశేఖర్రావు యువజన కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయాలలో ప్రవేశించాడు. ఆ తరువాత సమైక్యవాదంతో ఉద్భవించిన తెలుగుదేశం పార్టీలో కీలకనాయకుడయ్యాడు. 'తెలుగు జాతి మనది - నిండుగ వెలుగు జాతిమనది' అని గర్జించిన ఎన్టీయార్ మంత్రివర్గంలో కేబినేట్ మంత్రిగా పనిచేశాడు. కేసీఆర్ వరకు తెలంగాణాలో జన్మించినా, ఆయన పూర్వీకులు ఉత్తరాంధ్రలోని బొబ్బిలి ప్రాంతానికి చెందినవారట. వారు ఆనాడు తెలంగాణ ప్రాంతానికి వలసవచ్చారు. ఆనాడు తెలంగాణ ప్రాంతం నిజాం పాలకుల నిరంకుశత్వంలో ఉండేది. తెలంగాణలో పుట్టి, పెరిగి, మరణించిన మహాకవి దాశరధి నాటి నిజాం ప్రభుత్వాల అకృత్యాలను సహించలేక నిజాం ప్రభువును పిశాచంగా అభివర్ణించాడు. నిజాంల పరిపాలనను రాష్ట్రానికి పట్టిన బూజుగా నిందించాడు. కేసిఆర్ జన్మించింది స్వతంత్ర్యభారతంలో కాబట్టి నిజాంల నిరంకుశపాలన గురించి, వారి పాలనలో ప్రజలు అనుభవించిన కష్టాలు చరిత్ర పాఠాలలో చదువుకోవడం తప్ప ప్రత్యక్షంగా ఏమీ తెలియదు. అందువల్లనే కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ పట్ల తొలి నుంచీ సుముఖుడు కాడు. ఆయనలో అటువంటి తలపోతలున్న దాఖలాలు ఆది నుంచీ లేవు. పైగా పనీపాటా లేని వారే తెలంగాణ గురించి మాట్లాడుతారని అభివృద్ధి చేస్తే తెలంగాణ వాదమే ఉండదని అసెంబ్లీలో బల్లగుద్ది చాటిన పెద్దమనిషి. అటువంటి వాడిని చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యం చెయ్యడంతో - నాటి ప్రధాని ఇందిరాగాంధి తన కర్కశ హస్తంతో భూస్థాపితం చేసిన తెలంగాణ భూతాన్ని - మాటల మాంత్రికుడైన కేసీఆర్ తిరిగి ఆవాహనం చేశాడు. అప్పటి వరకు మూడు ప్రాంతాల ప్రజలలో అసలు తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ అన్న భావాలే లేవు. తెలుగు వారంతా ఒకటే అన్న సమైక్యభావమే ఉండేది. శతాబ్దాల క్రితం ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలు భౌగోళికంగా వేరే రాష్ట్రాలతో కలసి ఉంటే ఉండేవి కావచ్చు. కానీ విశాలాంధ్ర ఏర్పడిన అనంతరం పూర్వచరిత్రను, ఆనాటి దుస్వప్నాలను ఎవరూ స్మరించుకోలేదు మధ్యలో చెన్నారెడ్డి సంవత్సరం పాటు 'తెలంగాణ' అటూ యాగీ చేసినా - ఇందిరా గాంధీ 'గవర్నర్' బ్రాండ్ బ్రెడ్డు ముక్కను

విసరగానే దాన్ని నోట కరుచుకుని ఆంధ్రప్రదేశ్ వదలిపెట్టి వెళ్ళిన మహానాయకుడు చెన్నారెడ్డి! కేసీఆర్‌కు కూడా ఇలాంటి తాయిలం అందిస్తే తెలంగాణ వాదం ఆనాడు సమసిపోయి ఉండేదేమో? ఇందిరాగాంధి స్థాయి దార్శనికులు మృగ్యం కావడంతో కేసీఆర్‌ను అడ్డుకునేవారు లేక పోయారు. అయితే కేసీఆర్‌కు మొదట్లో పరిస్థితులు అనుకూలించలేదు. రెండు మూడు జిల్లాల్లో తప్ప ఆయన వాదానికి మద్దతు లభించలేదు. 2004 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి ఆడిన కపటనాటక ఫలితంగా నాటి కాంగ్రెస్ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అభీష్టానికి భిన్నంగా తెరాస పార్టీతో కాంగ్రెస్ పార్టీకి పొత్తుకుదిరింది. నాడు చంద్రబాబు పట్ల విసుగెత్తిపోయి ఉన్న ప్రజలు తెలుగుదేశం పార్టీని ఓడించాలనే నిర్ణయానికి వచ్చేశారు. అయితే అంతా గుంభనంగా ఉంది. పొత్తు ఫలితంగా ఏభై ఆరు స్థానాలను తెరాసకు ఇవ్వాల్సి వచ్చింది. అయినా సరే తెరాస ఇరవై ఆరు స్థానాలను మాత్రమే సాధించగలిగింది. అంటే ప్రత్యేక తెలంగాణ వాదానికి మెజారిటీ ప్రజల మద్దతు లేదనేది ఆనాడే తేలిపోయింది.

**అభివృద్దే తారకమంత్రం :**

తెరాసకు ఎన్నికలలో పరాభవం ఎదురైనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి పూర్తి ఆధిక్యత లభించినప్పటికీ, కొందరు కాంగ్రెస్ సీనియర్ నాయకుల పనికిమాలిన జోక్యం కారణంగా ఆరుగురు తెరాస ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాల్సి వచ్చింది. తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ప్రత్యేక వాదం సమసిపోతుందని ఊహించిన పరిపాలనాదక్షుడు రాజశేఖరరెడ్డి ముందుగా రైతులకు వ్యవసాయం కోసం సాగునీటి వసతిని కల్పిస్తే కొన్ని లక్షల కుటుంబాలు బాగుపడతాయని గ్రహించి జలయజ్ఞంను చేపట్టాడు. ఎన్ని అడ్డంకు లెదురైనా ప్రాజెక్టు నిర్మాణాలు కొనసాగాయి. శంషాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వాయువేగంతో నిర్మించడం ద్వారా పారిశ్రామిక వేత్తల అభిమానాన్ని చూరగొనగలిగాడు. వైయస్ చేపట్టిన అనేక చర్యల ఫలితంగా తెరాస పార్టీకి ప్రజాదరణ పూర్తిగా దూరమైంది.



ఫలితంగా 2009 లో జరిగిన ఎన్నికలలో తెరాసకు కేవలం పదిసీట్లు మాత్రమే లభించాయి. ఆ తరువాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో అసలు పోటీ చెయ్యడానికే ఆ పార్టీకి ధైర్యం చాలలేదంటే తెలంగాణావాదాన్ని రాజశేఖరరెడ్డి ఎంతగణనీయంగా కుదించగలిగాడో విశదమౌతుంది. వైయస్ కనుక నేడు జీవించి ఉన్నట్లయితే రాష్ట్రంలో విభజనవాదం అన్న పదమే వినిపించేది కాదని మెజారిటీ ప్రజల అభిప్రాయం. వైయస్ హఠాన్మరణం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమనడంలో సందేహం లేదు.

వైయస్ మరణం తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా వచ్చిన రోశయ్య, ఆ తరువాత మూడో కృష్ణుడిగా వచ్చిన కిరణ్‌కుమార్ రెడ్డి తమ అసమర్ధతతో తెరాసకు పూర్ణాయుషును



ప్రసాదించడంతో సఫలమయ్యారు. మందు, మాంసం, సిగిరెట్లు లేకుండా కేసీఆర్ ఒక్కరోజు కూడా మనలేడని తెలిసీ, అంతకుముందు ఢిల్లీలో జంతర్‌మంతర్లో ఒకరోజు నిరాహారదీక్ష అని చెప్పి అరపూటకే దీక్ష విరమించిన ఉదంతం తెలిసీ, కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్షతో రాష్ట్రం అల్లకల్లోలమౌతుందనే సంకేతాలు ఢిల్లీకి పంపి కేసీఆర్ ఇమేజ్‌ను తారస్థాయికి చేర్చిన ఘనుడు రోశయ్య. అందరూ ఊహించినట్లే ముప్పై ఆరు గంటలు గడవకముందే కేసీఆర్ తన 'ఆమరణ నిరాహారదీక్ష'ను ఆస్పత్రిలోనే ముగించి 'బ్రతుకు జీవుడా' అని బయటపడుతున్న క్షణంలో కేసీఆర్ నిరాహారదీక్ష విరమణ పట్ల దిగ్భ్రాంతి చెందిన హరీష్‌రావు ఉస్మానియా యూనివర్శిటీకి వెళ్ళి విద్యార్ధులను రెచ్చగొట్టడంతో ఉద్యమం తెరాస చేతుల్లోంచి విద్యార్ధుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. నాటి నుంచి రాష్ట్రం రావణకాష్టమైపోయింది. అప్పటి నుంచి నడుస్తున్న చరిత్ర ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

**ఉద్యమం పేరుతో వసూళ్ళు :**

తెరాస పార్టీ స్థాపించక ముందు కేసీఆర్ ఆర్ధిక పరిస్థితికి – నేటి ఆయన ఆర్ధిక పరిస్థితికి భూమ్యాకాశాలకున్నంత తేడా ఉంది. ఉద్యమం ప్రారంభించక ముందు బంజారా హిల్స్‌లోని తన ఖాళీ స్థలాలను కూడా ఆర్ధికావసరాల కోసం అమ్ముకున్నాడని సాక్షాత్తు ఆయన అనుచరులే మీడియా ముందు ఆరోపించారు. ఆ తరువాత కేసీఆర్ తెలంగాణా జిల్లాల్లో కోట్ల రూపాయల విలువ గల ఆస్తులు కొనుగోలు చెయ్యడంతో పాటు గుజరాత్ రాష్ట్రంలో మూడు వేల కోట్ల రూపాయల విలువల నౌకలను కొనుగోలు చేశాడని ఇంటర్నెట్లో వార్తలు వినిపించాయి. ఉద్యమాన్ని చల్లార్చేందుకు కేంద్ర ప్రభుత్వమే కేసీఆర్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఈ నౌకల కొనుగోలుకు ఆర్ధికసాయం కూడా చేసిందని సీనియర్ పాత్రికేయుడు ఎ.బి.కె. ప్రసాద్ పలుమార్లు వ్యాసాలను కూడా ప్రచురించారు. ఈ వ్యవహారం గిట్టుబాటుగా ఉందని భావించిన కేసీఆర్ అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్న తనయుడు కె. తారకరామారావును, కుమార్తె కవితను కూడా ఉద్యమంలోకి



దించాడు. అప్పట్నుంచి కేసీఆర్ కుటుంబం ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని వేలాది కోట్ల రూపాయలు ఆర్జించారని లోకం కోడై కూస్తున్నా కేసీఆర్ ఇంతవరకూ అలాంటి ఆరోపణలను ఖండించకపోవడం విచిత్రం! సీమాంధ్ర నిర్మాతలు నిర్మించే సినిమాల విడుదలను అడ్డుకోకుండా సినీరంగం నుంచి వసూళ్ళు చేసే బాధ్యతను కవితకు, సీమాంధ్రకు చెందిన విద్యాసంస్థల వారి నుంచి వసూళ్ళు చేసే బాధ్యతను హరీష్ రావుకు, పారిశ్రామిక వేత్తల నుంచి వసూళ్ళు చూసే బాధ్యతను కె.టి.ఆర్‌కు అప్పగించి కోట్ల రూపాయలను కేసీఆర్ కుటుంబం కూడ బెట్టుతున్నదని తెరాసావారే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. మొత్తానికి తెలంగాణ ఉద్యమం అనేది కేసీఆర్ పాలిట బంగారుబాతుగా మారిందనేది తిరుగులేని వాస్తవం.

**బడుగుజీవుల సమాధుల మీదే పునాదులు :**

కేసీఆర్ ఆమరణనిరాహార దీక్షానాటకం భంగమైన మర్నాడు శ్రీకాంతాచారి అనే అమాయక విద్యార్థి ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఆ తరువాత అనేక సందర్భాలలో మరికొందరు అమాయకులు తెలంగాణ కోసమని ఆత్మహత్యలు చేసుకున్నారు. వాస్తవమైన సంఖ్య ఎంతో తెలియదుగానీ తెలంగాణకు చెందిన నాయకుని ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆరువందలుగా చెబుతున్నా. ఇది కొంచెం అతిశయోక్తిగా కనిపిస్తున్నది. ఆ ఆరు వందల మంది పేర్లు, వివరాలను ఇప్పటికైనా తెలంగాణా నాయకులు బయట పెట్టాలి. నిజానికి రెండు మాసాల క్రితం వరకు నాలుగు వందల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని నాయకులు చెబుతుండేవారు. ఈ స్వల్ప కాలంలో అది ఆరువందలు ఎలా అయిందో ఆ నాయకులే చెప్పాలి. అమాయకులు, పేదవారైన విద్యార్థుల ఆత్మహత్యల గురించి చర్చించుకోవడం సంస్కారం కాదు. అయినా, ఉద్యమం కోసం పేద విద్యార్థులెందుకు బలిపశువులు కావాలనేదే ఈ రచయిత ఆందోళన. ఆత్మహుతికి పాల్పడిన వారిలో



దాదాపు తొంబై అయిదు శాతం మంది నిరుపేదకుటుంబాలకు చెందినవారు. పైగా దళితుల పిల్లలట! విచిత్ర మేంటంటే తెలంగాణకోసం ప్రాణత్యాగమైనా చేస్తామని పదే పదే ప్రకటిస్తున్న రాజకీయ నాయకులు, కోటీశ్వరులు గానీ, వారి కుటుంబాలకు చెందిన పిల్లలు కానీ ఇంతవరకు ఒక్కరు కూడా ఆత్మహత్యలుచేసుకోలేదు. రేపు తెలంగాణ వస్తే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యేది రాజకీయనాయకులే తప్ప ఈ అమాయక దళిత పిల్లలు కారు. తెలంగాణ కోసం ఆరు వందల మంది అమరవీరులైతే – వారిలో ఎంతమంది కుటుంబాలను రాజకీయ నాయకులు ఆదుకున్నారు? తెరాస పార్టీ కొందరు త్యాగమూర్తుల కుటుంబాలకిచ్చిన చెక్కులు బ్యాంకుల్లో బ్యాలెన్స్ లేదని వెనక్కు రావడం ఎంత సిగ్గుచేటు?



ఆందోళన చేసే విద్యార్థులలో రాజకీయ నాయకుల కుటుంబాలకు చెందిన పిల్లలు ఒక్కరూ కనిపించరు. వాళ్ళెవరో లాఠీదెబ్బలు తినరు. కేసుల్లో ఇరుక్కోరు. పోలీసులు కాల్పులు జరిపితే మొదటి గుండు నా శరీరంలోనే దిగుతుంది అని ప్రకటించే కేసీఆర్ కానీ, హరీష్‌రావు కానీ, కాల్పులు జరిగే సమయంలో కనిపించరు. అపుడెపుడో హరీష్‌రావు శరీరం మీద కిరోసిన్ కుమ్మరించు కుంటే (అవి రంగునీళ్ళు అంటారు) పాపం అంటించుకోడానికి అన్ని వందల మందిలో ఒక్కడి దగ్గర కూడా అగ్గిపెట్టె దొరకలేదు మరి! అదే ఏ దళిత విద్యార్థో ఆత్మహత్య చేసుకోదలచుకుంటే అతనికి అగ్గిపెట్టె, ఉరితాడు లాంటి అనేక సాధనాలు దొరుకుతాయి. గత పది సంవత్సరాలలో ఏ ఒక్క రాజకీయ నాయకుడు గానీ, వారి పిల్లలు కానీ ఆత్మహత్యలు చేసుకోలేదనే వాస్తవాన్ని విద్యార్థులు గుర్తించగలిగితే వారి తల్లిదండ్రులు ధన్యులౌతారు. లక్షమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ఎవరి హృదయాలూ కరగవని, వారి వారి తల్లిదండ్రులు బంధువులు తప్ప మరెవరూ శోకించరని అమాయక విద్యార్థులు తెలుసుకోవాలి. ఈ సారి ఎవరైనా రాజకీయనాయకుడు ప్రాణత్యాగం చేస్తానని చెబితే – తక్షణమే ఆ పని చెయ్యవలసినదిగా విద్యార్థులు పట్టుబట్టాలి. అమాయక విద్యార్థుల శవాల మీద పేలాలు ఏరుకోవాలని ప్రయత్నించే రాజకీయ నాయకుల నిజస్వరూపాలను విద్యార్థులు గ్రహించాలి.



రాకపోతుండటంతో ఉపాధి అవకాశాలు దూరమౌతున్నాయి. ఇక్కడ చదువులు ప్రశాంతంగా కొనసాగవని తలచి లక్షల మంది విద్యార్థులు కోస్తాంధ్రకు, మద్రాసు, బెంగుళూరుకు వెళ్తుండటంతో తెలంగాణలో వెలసిన వందలకొద్దీ కళాశాలలు మూతబడుతున్నాయి. ప్రభుత్వ పరంగా అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధినేత అయిన ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు తెలంగాణలోని ఏ జిల్లాలోనూ గత రెండు సంవత్సరాల నుంచీ పర్యటించే సాహసం చెయ్యలేకపోతున్నారు. ప్రజాసేవకులుగా రాజకీయాలకు అతీతంగా పనిచేయవలసిన ఉద్యోగులు సుదీర్ఘ సమ్మెలతో ప్రభుత్వాన్ని గడగడలాడిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే వైయస్ మరణం తరువాత రాష్ట్రంలో ప్రభుత్వం అనేది చచ్చిపోయింది. మరో రెండు సంవత్సరాలు ఇదే అనిశ్చితి కొనసాగితే – అప్పుడు విద్యార్థులు కాదు. తల్లిదండ్రులు, నిరుద్యోగులు వరుసపెట్టి ఆత్మహత్యలు చేసుకుంటారు. అత్యంత అసమర్థంగా పాలిస్తున్న రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల దయవల్ల ఆ రోజు ఎంతో దూరంలో లేదు.

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄

తెలంగాణ పట్ల కేసీఆర్ చిత్తశుద్ధి ఏంటో ఈ సంఘటన తెలియజేస్తోంది. ఈ నెల 5వ తేదీ పార్లమెంటులో తెలంగాణ అంశం చర్చకు వచ్చినప్పుడు కేసీఆర్, విజయ శాంతి ఇద్దరూ పార్లమెంటుకు గైర్హాజరయ్యారు. నిజానికి వారి లక్ష్యం తెలంగాణ సాధన అయితే ఆ రోజు కేసీఆర్ పార్లమెంటుకు హాజరై తన వాదన బలంగా వినిపించి ఉండేవాడు. ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని అందరినీ బ్లాక్‌మెయిల్ చెయ్యడం, ఉనికిని నిలబెట్టుకోవడమే ఆయన లక్ష్యమని నిర్ద్వందంగా తేలిపోయింది.

## ఆమడ దూరంలో అభివృద్ధి :

గత రెండు సంవత్సరాలుగా రాజకీయనాయకులాడుతున్న ఈ నీచాతి నీచమైన జూదం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయింది. విద్యార్థులు విలువైన విద్యా సంవత్సరాలను నష్ట పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామిక వేత్తలు వెనకడుగు వేస్తున్నారు. పరీక్షలు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నాయి. పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొత్త పరిశ్రమలు



# BEST TEACHERS RESIDENTIAL AWARDS

The President of India Smt. Pratibha Devisingh Patil gave away the National Award to Teachers – 2010, here today. Given away on Teachers' Day every year, these awards accord public recognition to teachers of primary and secondary schools. Today the awards were given to 298 teachers. The Award carries a Silver Medal, a Certificate of merit and a cash award of Rs. 25,000/-.

Speaking on the occasion, the President said that teachers are like sculptors who give shape to the character and career of students under their care, develop their personalities and identify their strengths to build a bright future. Smt. Patil further said that teachers posted in villages generally teach students whose parents are often not very literate. In this regard teachers play a crucial role and thus they should pay the highest attention to their duties, she added

Shri Kapil Sibal ,Union Minister for Human Resource Development ,while addressing the teachers said that teachers play a pivotal role in nation building. They should create an inclusive environment which should be free from fear and anxiety for children of all sections, he said. Shri Sibal stressed that teachers should work with professionalism and dedication to contribute quality in education.

Among the dignitaries present during the ceremony were Shri E. Ahamed ,Minister of State (HRD & External Affairs),Dr. D. Purandeswari, Minister of State (HRD), Ms. Anshu Vaish , Secretary Department of School Education & Literacy (MHRD) and Shri Ashok Thakur, Special Secretary Department of Higher Education (MHRD).



# Dalai Lama inaugurates Tibetan center at 24th convocation of IGNOU

A new center for Tibetan Studies was inaugurated by H. H. Dalai Lama at the campus of the Indira Gandhi National Open University (IGNOU) today during the 24th convocation of the university. He was also awarded the degree of Doctor of Letters (Honoris Causa) in recognition of his contributions to the world peace and development from the university.

"When you talk about Tibetan Studies, all the important subject matter is taken from the Indian tradition. Historically, due to Buddhism spreading in Tibet, we share the guru-disciple relationship. It is all your treasure which we studied, practiced and followed the whole life. Now is the time to return to the original source. The establishment of the center can show the usefulness of study of inner science," said the Tibetan spiritual leader while announcing the inauguration of the center.

"There are around 300 volumes of Buddhist text translated from India, specifically from Pali language and very few from Chinese language. These can be summed up in three heads: science, concept and Buddhist religion. Science explains mainly the inner science, mind and emotions to apprise oneself with the reality. Concept explains the absence of independent existence while religion tells us how to pray and maintain contact with the inner realms."


He also emphasized upon the constructive and destructive uses of education. "To use it in a constructive way, one must have more inner strength with self restraint. Moral ethics is the basis of happy individual, community and family."

In the ceremony held in Delhi, Dr. (Mrs.) D. Purandeswari, Minister of State for Ministry of Human Resource and Development (MHRD) delivering the convocation address emphasized upon the low literacy rate of women. "Our literacy rate before independence was 18% which has now increased to 65% according to the 2011 census. Education must be considered as a leveler to remove the inequalities. No nation can progress leaving the half population behind. The multiplier effect must be taken into account."

Mr. E. Ahamed, Minister of State (MOS) for Ministry of External Affairs and HRD focused upon creating technology enabled distance education with multimodal education delivery. "The Open Distance Learning (ODL) opened doors for the marginalized sections in the society. The growth enrolment is only one-fourth of that in the urban areas. It is much lower for the SC's/ST's, 11% in females and 15% for males."

There were 23,780 bachelor's degrees, 12,482 master's degrees, 3 Ph.D.'s, 29, 269 diplomas and 46,364 certificates distributed during the ceremony with 28 gold medalists from Delhi and 9 cash awards recipients.





Mr. Ujwol Sreshtha, an international student, for securing highest marks in his Masters in Sociology received Prof. G. Ram Reddy Memorial Gold medal. Ms. Sini K. Nair after completing MCA received CEMCA cash award of Rs. 10,000 for the best IGNOU female student in any degree programme pertaining to technology. Mr. Stalin, completing Bachelor's of Social Work, received Dr. A.P.J. Abdul Kalam Award (gold medal and cash of Rs.10,000). Ms. Pooja Sharma, completing Masters of Social Work received Mother Teresa Memorial Award ODL Gold medal and cash prize of Rs.10,000.

For the first time, 5 cash awards of Rs. 5,000 each were also distributed to the on-campus students of the Masters in Social Work in collaboration with the Catholic Bishops' Conference of India (CBCI).

On-campus students: Ms. Pooja received Acharya Vinobha Bhave Best Female Field worker award, Mr. Harish Kumar received Baba Amte Best Male Field Worker award, Shahid Habib Ansari received Dr. Cliffiord Manshardt Award for best make social worker, Pooja Mehta received Sr. Maria Faustina Pereira award for best female social worker and Rajkumar Shukla received Cardinal Varkey Vithayathil Best Student Award.

There were 1,11,898 lakh students in all who received their laurels in 44 regional centers of the university which was telecast live through IGNOU's Gyanvani and Gyandarshan TV channels. The Vice Chancellor of IGNOU, Prof. V. N. Rajasekharan Pillai during his address presented his report wherein he listed the milestones achieved by the university in these years.

He emphasized upon the multimodal delivery of education through the convergence scheme which integrates the conventional and the ODL system. "As many as 488 Partner Institutions (PI's) are participating in the scheme and 36 new institutions have been added. Students undergoing courses in vocational education were allowed to also enroll for vocational courses of IGNOU and have been made eligible to get degrees or diplomas from both the systems."

Terming IGNOU as a 'research hub' he said that, "16 colleges/ institutes which are promoting higher learning have been recognized as research centers by the university for admitting Ph.D candidates."

Speaking on reaching the unreached the university's VC said that, "More than 79,800 SC/ST students have enrolled for its programmes. Several educationally and academically backward areas have been identified and programme centers have been started in these areas. In order to ensure better educational opportunities for the disabled, IGNOU has entered into collaboration with the Rehabilitation Council of India (RCI) for imparting education and training."

# టాప్‌లెస్ కాదు కానీ... టూ పీసెస్ తప్పదు - ప్రియమణి

కొంతమంది ఏదో అవకాశాలు కొట్టేద్దామని టాప్‌లెస్‌గా ఫోజులిస్తూన్నారని, తాను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో టాప్‌లెస్‌గా కనిపించనని చెబుతుంది ప్రియమణి. ఐతే కొన్నిసార్లు స్టార్లు టూ పీసెస్ దుస్తులు ధరించాల్సి వస్తే వాటిని మాత్రం ధరిస్తానని చెబుతుంది ప్రియమణి

జాతీయ స్థాయి అవార్డు పొందిన తాను ప్రత్యేకించి అటువంటి సినిమాలు మాత్రమే చేయాలనే రూలు ఏమీ పెట్టుకోలేదని అంటుంది. కొన్నిసార్లు అందాలని ఆరబోసి నటించాల్సిందేనని బల్లగుద్ది చెబుతుంది. జగపతిబాబు సరసన పెళ్ళయిన కొత్తలో సినిమాలో బెడ్‌రూమ్ సన్నివేశాల్లో అలరించింది. అదే జగపతి బాబు సినిమా 'క్షేత్రం' లో చారిత్రాత్మిక నేపథ్యంలో ఒక పాత్ర పోషిస్తుంది. ఇది గొప్ప పేరు తెస్తుందనే నమ్మకమున్నట్లు ప్రియమణి చెబుతున్నది. అయితే ప్రేక్షకులు మాత్రం హీరోయిన్లు అందాలను చూడడానికి మాత్రమే సినిమాకి వస్తారని నిర్మోహమాటం లేకుండా చెబుతోంది. అటువంటి పాత్రలు వచ్చినా కొత్తదనం వుంటేనే చేస్తానంటుంది. మరి ఆ కొత్తదనం ఏమిటో.



# చూపించకూడదనుకొన్నా... కానీ చూపించాల్సి వస్తుంది. - సలోని




స్కిన్‌షో ఇష్టం లేకపోయినా చేయాల్సివస్తుందని సలోని చెబుతుంది. ఆమె చెబుతున్నట్లుగా సినిమాల్లో కనిపించే పాత్రలు నిజజీవితంలో వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంటాయి. సూర్యకాంతం అంటే నిజజీవితంలో ఆమె అలా వుండేవారని అందరూ అనుకొనేవారు. కానీ పాత్రలకు వారి జీవితాలకు సంబంధం లేదు. ఇప్పుడు అదే పరిస్థితి. సినిమా రంగమంటేనే విచిత్ర ప్రపంచం. ఎన్నో ఆటుపోట్లును ఎదుర్కొని నిలబడాలి. ఊరికే అవకాశాలు పేరు, డబ్బూ రావు. మర్యాదరామన్నతో తెలుగమ్మాయిగా మారిన సలోని ఆ మధ్య మగధీరలో ఐటమ్ సాంగ్ కూడా చేసింది. ఆమెని పలకరిస్తే అడుగుపెట్టిన తొలిరోజే స్టార్ అయిపోవాలని ఈ రంగంలోకి రాలేదని, కొన్నిసార్లు కష్టాలు, కొన్నిసార్లు సుఖాలు వస్తాయి. వాటిని ఎదురీది ఈ రంగంలో వుండాలనుకొన్నాను. అన్నిసార్లు మంచిపాత్రలు రావు. కొన్నిసార్లు వేయకూడని పాత్రలు కూడా వేయాల్సి వస్తుందని చెబుతుంది సలోని.

వాస్తు

# గృహారంభ మాసములు - వాటి ఫలితములు



**గంటా సాయిబాబా,** వాస్తు పరిశోదకులు, సిద్ధాంతి.
సెల్ : 9848340130



**మా**ఘమాసము, వైశాఖమాసము, శ్రావణ మాసము, కార్తీక మాసములు గృహారంభమునకు శుభములు కలుగచేయును.

చైత్రమాసములో గృహారంభము చేసిన ధన నష్టము. భయము కలుగును.

మార్గశిర మాసమున కూడా శతృత్వము పెరుగును.

ఆశ్వయుజ మాసమున కూడా శతృత్వము భయము కలుగును.

చైత్రమాసము, మార్గశిర మాసము, ఆశ్వయుజమాసము జేష్టమాసముల యందు ఇల్లు, వ్యాపార స్థానములు కట్టదలచిన వాస్తు పండితుల వద్ద పేరు, వర్గును చూపించి గృహారంభములు చేయవచ్చును.

ఇవి నామ, జన్మ నక్షత్రము వారికి కొందరికి మాత్రమే వర్తించును. కొందిరికి చెడు కలుగ చేయును.

**శూన్యమాసములు :** పుష్యమాసము, ఆషాడమాసం, భాద్రపదమాసములు యందు గృహప్రవేశము గృహారంభములు ఎట్టి పరిస్థితులలోనూ చేయరాదు. గురు, శుక్ర మూఢముల యందు గృహారంభములు గృహప్రవేశములు, స్లాబులు, ధర్వాజాలు ఎత్తుట చేయరాదు.

గురు మూఢములందు గృహారంభము ప్రవేశములు చేసిన ఆ ఇంటి వారికి పెద్దరికం నశించును.

శుక్రమూఢములందు గృహారంభము, ప్రవేశములు చేసిన ధనధాన్యములు నశించును.

**ముఖ్యగమనిక :** సూర్యుడు కర్కాటములో సంచరించునప్పుడు వచ్చిన శ్రావణ మాసమునందు గృహారంభ గృహ ప్రవేశములు చేయరాదు. సూర్యుడు సింహరాశిలో సంచరించునప్పుడు వచ్చు శ్రావణ మాసములోగృహారంభ, గృహ ప్రవేశములు చేయవచ్చును.

1. గృహయజమాని భార్య గర్భిణితో నుండగా 5వ మాసము దాటిన తరువాత గృహారంభ గృహ ప్రవేశములు చేయరాదు. అలా చేసినచో భార్య,పుత్రులు నశించుదురు.
2. వివాహము అయిన సంవత్సరములో గృహారంభం చేయరాదు. అలా చేసినచో వంశము నాశనము అగును.
3. మధ్యాహ్నము 12 గంIIల నుండి రాత్రి 12 గంIIల లోపు శంఖుస్థాపనలు చేయరాదు.
4. సూర్యోదయము, సూర్య అస్తమయము లోపు నూతన గృహప్రవేశము చేయరాదు. అలా చేసిన యెడల ఉద్రేకములు, శత్రువులు పెరుగును. ధననష్టములు జరుగును.
5. గృహనిర్మాణము చేయుస్థలములు దక్షిణము, పడమర పల్లముగను, తూర్పు, ఉత్తర ఈశాన్యములు ఎత్తుగా ఉన్నను అటువంటి స్థలములందు గృహ నిర్మాణము చేసిన ధనము, వంశవృద్ధికి నష్టములు జరుగును. కావున గృహనిర్మాణము చేయు స్థలమును మొదట సరిచేసి గృహ నిర్మాణము చేయవలయును.
6. పుట్టలు, ఎముకలు గల భూములందును. నైఋతి వీధిశూల, ఆగ్నేయ వీధిశూల, దక్షిణ పడమర వీధి శూలలు గృహనిర్మాణంనకు పనికిరావు. అవి తప్పించి నిర్మించవలయును.
7. గృహ నిర్మాణమునకు దీర్ఘచతురస్త్రము, చతురస్త్రము కల్గిన స్థలములు శుభఫలితమును ఇచ్చును. అలా లేని పక్షమున కోణములు సరిచేసి గృహనిర్మాణములు చేయవలయును.
8. గృహము యొక్క వాడుకనీరు, వర్షపునీరు, తూర్పు, ఉత్తర ఈశాన్య దిశలయందు పోవునట్లు చేయవలయును. నైఋతి దిశయందు ఎట్టి పరిస్థితులలోనూ నీటివాటములు పెట్టరాదు. అలా చేసినయెడల గృహ యజమానులకు అనారోగ్యములు, దీర్ఘకాలిక వ్యాధులు కలుగును.

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄



# తిరుక్కుఱళ్ - శ్రీవాణి


- డాక్టర్ గాలి గుణశేఖర్

ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి. సెల్ : 9618612495




## 14. సచ్ఛీలం

**131. శీలమున్నతి కలిగించు, జీవి దాని**
**ప్రాణమున కన్న మిన్నగ పరిగణింప**

సత్ప్రవర్తన మనిషికి గౌరవాన్నిస్తుంది. కనుక శీలాన్ని ప్రాణం కంటె గొప్పదిగా భావించి జీవితాన్ని నడపడం మనిషి కర్తవ్యం.

**132. పూని శీలమెపుడు బ్రోవవలయు, జ్ఞాని**
**కైన గాని సతత మదియె తోడు**

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మంచి ప్రవర్తన నుండి మరల కూడదు. ఎంత తెలిసిన వారికైనా ఎల్లప్పుడు ఆ శీలరక్షణే తోడుగా ఉంటుంది. (మంచి నడవడి లేనివాడి జ్ఞానం వ్యర్థమే)

**133. తగునడత కులీనత! చెడు వర్తనంబె**
**అధమ కులమనుటకు ఆకరంబు**

మంచి ప్రవర్తనే శ్రేష్ఠకులాన్ని సూచిస్తుంది. చెడు ప్రవర్తన నీచకులం అనడానికి ఆధారం. గుణం ఆధారంగానే కులం యొక్క ఉచ్ఛనీచాలుంటాయి. పుట్టుక వల్ల కాదు.

**134. ఆగమముల మరచి అరయంగ నగు కాని**
**గుణము చెడిన పిదప కూలు నెల్ల.**

ప్రతిరోజు వల్లించే వేదాలను ఒకరోజు విస్మరించినా గుర్తు తెచ్చుకోవచ్చు. కాని ఒక్కసారి ప్రవర్తనలో లోపం కన్పించినా అన్నీ పతనమైనట్లే.

**135. ఈసు కలుగ కలిమి ఎడమగునట్టులు**
**శీలహీనుడైన చెడుగున బడు**

అసూయాపరుడి నుంచి సంపదలు తొలగి పోయినట్లే మంచి ప్రవర్తన లేని వాడి నుంచి ఔన్నత్యం కనుమరుగవుతుంది. పతనం కలుగుతుంది.

**136. శీలము విడిచి వర్తింప చేటగుటను**
**గాంచి, ధృఢచిత్తు లద్దాని గాచు చుంద్రు**

చెడు ప్రవర్తన వల్ల కలిగే చేటును పరిశీలించి, గొప్పవారు స్థిరమైన మనస్సుతో శీలాన్ని కాపాడుకుంటారు.

**137. మంచినడత కలుగ మాన్యుడగును, చెడు**
**నడత గలుగ నింద బడును నరుడు**

సత్ప్రవర్తన వల్ల తన ప్రతిభకు అసాధ్యమైన ఉన్నత స్థితిని సైతం మనిషి అందుకోగలడు. చెడ్డ ప్రవర్తన వల్ల ఊహించలేనంతటి నిందల్ని పొందుతాడు.

**138. సత్ప్రవర్తన మోదము సలుపు చుండు**
**దుష్ప్రవర్తన నిరతము దుఃఖ మొసగు**

మంచి నడవడి వల్ల సంతోషం కలుగుతుంది. దుష్టవర్తనం వల్ల ఎల్లప్పుడూ దుఃఖం కలుగుతుంది.

**139. తప్పి కూడ మాట తప్పిదంబును గొప్ప**
**శీలము గలవాడు చేయదెపుడు**

సద్గుణవంతుడు పొరపాటున కూడా కఠిన వాక్కుల్ని ఉచ్చరించడు. ఇతరుల్ని కించపరచడు.

**140. సర్వశాస్త్రములను చదివిన వాడైన**
**లోక మెరుగకున్న లేకియగును.**

పెద్దలు చూపిన సన్మార్గంలో నడవడమే శీలం. ఎంత చదివినా లోక ప్రవర్తనను గ్రహించి అనుసరించకపోతే అప్రయోజకుడు అవుతాడు.

## 15. పరస్త్రీ విముఖత

**141. పరుని భార్య గోరు పతనము ధర్మార్థ**
**మెరిగి నట్టి వార లెన్న రెపుడు**

మరొకరి భార్యపట్ల కామాన్ని ప్రదర్శించే పతనాన్ని, ధర్మార్థాలు తెలిసిన వాళ్ళు ఏ సందర్భంలోను మానసికంగా కూడా భావించరు.

**142. పాడి తప్పి నట్టి భ్రష్టు లందరి లోన**
**భ్రష్టుడగు పరసతి నిష్ట పడగ**

ధర్మమార్గం విడిచి అనేక పాప కార్యాలతో భ్రష్టులైన వాళ్ళందరిలో పరస్త్రీని కోరుకునే నీచకార్యం చేసేవాడు మిక్కిలి భ్రష్టుడు.

**143. తన్ను నమ్ము వాని ధర్మపత్నిని గాంచి**
**చెరుపనెంచు వాడు చెడిన శవము**

తనపై మిక్కిలి నమ్మకం పెంచుకున్న స్నేహితుడి భార్యపట్ల వాంఛను పెంచుకొని ఆమెను అనుభవించవాలనుకునేవాడు కుళ్ళిన శవం వంటి వాడు.

**144. ఎంత వాడు కాని చింతలేక పరుని**
**ఆలి కడకు నేగ అందమేమి?**

సమాజంలో ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నవాడైనా, మంచి చెడ్డలు ఆలోచించక పర స్త్రీతో సంగమించినట్లయితే గౌరవం కోల్పోతాడు.

**145. అతి సులభ మని పరసతిని వాంఛించిన**
**నిరతము కఠిన మగు నిందల బడు.**

పొందడం చాలా సులభమని భావించి పరస్త్రీని కోరుకుంటే ఎల్లప్పుడూ తీవ్రమైన నిందల పాలవడం తథ్యం.

**146. భయము, నింద, పగయు, పాపములను నాల్గు**
**పరుని యాలి కోర పాయ కబ్బు**

భయం ఉండడం, నిందపొందడం, శత్రుత్వం, పాపం అనే నాలుగు తీవ్రమైన అవలక్షణాలు, పరస్త్రీ వ్యామోహం ఉన్నవాడికి తప్పకుండా ఉంటాయి.

**147. పరుని యాలి గోరి మరులు గొనని వాడు**
**తప్పు దారి పోని ధార్మికుండు**

పరస్త్రీని చూసి కామభావంతో చూడని వాడు ఎప్పుడూ ధర్మం తప్పి ప్రవర్తించడు. ధర్మపరుడిగా జీవితం కొనసాగిస్తాడు.

**148. మగటిమి యన పరుని మగువను కోరమి**
**ఆర్యులాదరింప నదియె తగును**

మగతనం అంటే పరస్త్రీ వ్యామోహం లేకపోవడం. ధర్మబద్ధమైన గృహస్థ ధర్మాన్ని పాటించడం. ఉత్తములైన వాళ్ళు అదరించదగ్గ ధర్మం ఇదే.

**149. పరసతి భుజములను పరిగణింపనివాడు**
**కడలి నడుమ నున్న పుడమి రేడు**

భయం కలిగించే సముద్రాల మధ్య ఉన్న భూమిలో సర్వసుఖాలు పొందగలిగినవాడు, పరస్త్రీ భుజాలను తాకాలని (కౌగిలించుకోవాలని) ఆశించనివాడు.

**150. ధర్మము విడిచినను ధరలో పరసతిని**
**కోరకుండు టదియె గొప్పదనము**

ధర్మం తప్పి పాపకార్యాలను చేసేవాడైన పరస్త్రీ వ్యామోహం లేని వాడైతే అతడు ఉన్నత వ్యక్తిత్వం కలవాడే.